# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

సంచిక : 71 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 10-6 -2025 | వెల : .రూ. 5.00



# చెలరేగిన మావోయిస్టులు

- మందుపాతర పేల్చి ఏఎస్పీ హతం
- ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన

**రాయ్‌పూర్, జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు . ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు ప్రాణాలు కోల్పోగా.. పలువురు పోలీసు అధికారులు గాయాలపాలయ్యారు. ఈ ఘటన సుక్మా జిల్లాలో సోమవారం ఉదయం చోటు చేసుకుందిఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గత కొన్ని రోజులుగా

-మిగతా 2 లో

# బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్


- భారీగా పెరిగిన పాస్ ధరలు

**హైదరాబాద్**
ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు

-మిగతా 3 లో

# 40 నిమిషాలు 20 ప్రశ్నలు

## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం



- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

**హైదరాబాద్, జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు.

-మిగతా 2 లో



# మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు.

-మిగతా 2 లో



# 10 శాతం సుంకాన్ని తగ్గించాలి

అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

**న్యూఢిల్లీ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా

-మిగతా 2 లో

# భారత్‌లో కొత్త కరోనా కలకలం..!

XFG వేరియంట్ ఎంత ప్రమాదకరమంటే..?

**హైదరాబాద్,జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత్‌లో మళ్లీ కరోనా కొత్త వేవ్ కనిపిస్తున్నది. రోజులు గడిచే కొద్ది కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం కేసుల సంఖ్య 6,491 పెరిగింది. గత 24గంటల్లోనే 358 కొత్త పాజిటివ్ కేసులు రికార్డయ్యాయి. ఈ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్, దాని సబ్ వేరియంట్స్ ఎన్‌బీ1.8.1 కారణంగా తెలుస్తున్నది. తాజాగా ఎక్స్‌ఎఫ్‌జీ వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఇండియన్

-మిగతా 2 లో

# నీలగిరి ఎక్స్ ప్రెస్ కథనానికి స్పందన






- రాష్ట్ర వ్యాప్తంగా 40 పెట్రోల్ బంకులపై అధికారుల దాడులు
- 45 రోజులపాటు బంక్ లను మూసివేస్తున్నట్లు నోటీసులు జారీ


పెట్రోల్ బంకుల్లో
సౌకర్యాలు ఏవీ..?
పెట్రోల్ బంకుల్లో కానరాని సౌకర్యాలు
- నిబంధనలకు బంకు నిర్వాహకులు తిలోదకాలు
- అందుబాటులో లేని సౌచాలయాలు
- నిరుపయోగంగా గాలినింపే యంత్రాలు
- తాగునీటి ఏర్పాటు మృగ్యం
- కనిపించని ఫస్ట్‌ఎయిడ్, ఫిర్యాదు పెట్టెలు
- వినియోగదారులతో కొందరు సిబ్బంది దురుసు ప్రవర్తన
- పట్టించుకోని సంబంధిత అధికారులు

హైదరాబాద్,జూన్ 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు చట్టబద్ధంగా అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాల కు తిలోదకాలు ఇస్తున్నారు. పెట్రోల్‌బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమే కాదు.. వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై -మిగతా 8 లో

**హైదరాబాద్,జూన్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంక్ లను నిర్వహిస్తున్నారు అని నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక లో సోమవారం “ పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు ఏవీ..” అంటూ ఓ కథనం ప్రచురించింది దానిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా, వరంగల్ , నల్గొండ , సూర్యాపేట , మెదక్ , జనగాం జిల్లాలో సోమవారం అధికారులు పలు బృందాలు గా ఏర్పడి పెట్రోల్ బంకులపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెట్రోల్ బంకులు మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పెట్రోల్ బంకులు కొన్ని ఉచిత సౌకర్యాలు వాహన చక్రాల్లో గాలి , టాయిలెట్లు , తాగునీరు కల్పించడం లో యజమానులు నిబంధనలు పాటించకుండా, చట్ట ఉల్లంఘనలకు పాల్పడినట్లు నిర్ధారించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించగా అందులో 18 బంక్ లు ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేలింది. చట్టాలను ఉల్లంఘించిన పెట్రోల్ బంకుల పై అధికారులు 45 రోజులపాటు బంక్ లను పూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో సౌకర్యాలు లేకుంటే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని లైసెన్స్ రద్దు చేస్తామని కనీస సౌకర్యాలు లేకుంటే జిల్లా కలెక్టర్ కు వెంటనే పిర్యాదు చేయాలని అధికారులు తెలిపారు.

# రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం

- -అమృత్ 1, అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- -ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం
- -కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- -చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో ‘వాటర్ ఇంప్రూవ్ మెంట్’ స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన
- -స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్



**చొప్పదండి, జూన్ 9( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో ‘వాటర్ ఇంప్రూవ్ మెంట్’ స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే... చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద

-మిగతా 2 లో

# 40 నిమిషాలు 20 ప్రశ్నలు

(మొదటి పేజి తరువాయి)

మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 40 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది.

# రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం




స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. 2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (2015-16 నుండి 2019-20 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం.

అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది. మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీగారి ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద



వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 %ఖూ జూదీ= ఎబఎ జూరూ=% లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం. నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ఎంతో దూరద్రుష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు.

వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది. ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే.... కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

# చెలరేగిన మావోయిస్టులు

(మొదటి తరువాయి)

భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. భద్రతా దళాల చర్యతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న మావోయిస్టులు.. అదును చూసి దెబ్బతీశారు. భద్రతా దళాలను టార్గెట్ చేస్తూ.. సూక్మా జిల్లాలోని కొంటా ఎర్రబోర్ మార్గంలో మందుపాతరను అమర్చారు. అదే సమయంలో అదనపు ఎస్పీ ఆకాశరావు తన బృందంతో కలిసి గస్తీ కోసం బయల్దేరారు. ఈ క్రమంలో నక్సలైట్లు అమర్చిన మందు పాతర పేలి అదనపు ఎస్పీ ఆకాశరావు ప్రాణాలు కోల్పోగా.. పలువురు పోలీసులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న భద్రతా దళాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం

(మొదటి తరువాయి)

బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

# బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్

(మొదటి తరువాయి)

పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.


# 10 శాతం సుంకాన్నితగ్గించాలి

(మొదటి తరువాయి)

అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# భారత్‌లో కొత్త కరోనా కలకలం..!

(మొదటి తరువాయి)



సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (INSACOG) డేటా ప్రకారం.. దేశంలో ఈ వేరింట్ కేసులు 163 రికార్డయ్యాయి. మహారాష్ట్రలో అత్యధికంగా 89 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత తమిళనాడు (16), కేరళ (15), గుజరాత్ (11), ఆంధ్రప్రదేశ్ (6), మధ్యప్రదేశ్

2025 జూన్ 10, మంగళవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం ? కృష్ణపక్షం (సాయంత్రం నుంచి)
తిథి
పౌర్ణమి: జూన్ 9, ఉదయం 9:36 నుండి జూన్ 10, ఉదయం 11:35 వరకు
ప్రతిపద: జూన్ 10, ఉదయం 11:35 నుండి జూన్ 11, ఉదయం 11:11 వరకు
నక్షత్రం
జ్యేష్ఠ: జూన్ 9, సాయంత్రం 3:31 నుండి జూన్ 10, సాయంత్రం 6:01 వరకు
మూల: జూన్ 10, సాయంత్రం 6:01 నుండి జూన్ 11, రాత్రి 8:31 వరకు
సూర్యోదయం -సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:45
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: మధ్యాహ్నం 2:15
చంద్రాస్తమయం: రాత్రి 10:17 (సుమారు)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:08 AM - 4:56 AM
అభిజిత్ ముహూర్తం: 11:49 AM - 12:41 PM
అమృతకాలం: ఉదయం 8:18 - 10:05 AM
అశుభ సమయాలు
రాహుకాలం: 3:30 PM - 5:07 PM
యమగండం: 9:08 AM - 10:45 AM
గులికకాలం: 12:22 PM - 2:00 PM
దుర్ముహూర్తం: 9:06 AM - 9:58 AM, 11:22 AM - 12:14 PM
వర్జ్యం: సాయంత్రం 5:33 - 7:19 PM

# భూభారతి చట్టంతో రైతుల సమస్యలు తీరుతాయి

-డిప్యూటీ తాసిల్దార్ నవత
-భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం
- సుభాన్ పూర్‌లో రెవెన్యూ సదస్సు




**మహేశ్వరం,జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సుభాన్ పూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ చట్టం 2025 పై అవగాహన కల్పించే రెవెన్యూ సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసిల్దార్ నవత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రైతుల భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో భూభారతి చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల్లోని తప్పులు,భూ విస్తీర్ణాల్లో అనుమతిలేని మార్పులు,ఇతర భూ సమస్యలు సులభంగా పరిష్కరించబడతాయని పేర్కొన్నారు.కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,ఈ సదస్సులు ద్వారా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు స్పందిస్తున్నారని తెలిపారు.భూమి యజమానులు వీటిని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోచారం హనుమంతు రెడ్డి,ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచంపల్లి మల్లేష్,పోచారం తిరుపతిరెడ్డి, బూతు అధ్యక్షులు పరిగి రాఘవేందర్ రెడ్డి, మహమ్మద్ రఫీ, వాటకారి సుజాత, కసబ్ రేణుక భాయ్, వాటకారి శివ తదితరులు పాల్గొన్నారు. అధికారులుగా ఆర్.ఐ స్వర్ణకుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.


# అడ్లూరు లక్ష్మణ్‌కు మంత్రి పదవి వరించిన సందర్భంగా పెగడపల్లిలో సంబరాల హోరు



**పెగడపల్లి, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ మంత్రి వర్గంలో ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయడంతో జగిత్యాల జిల్లా పెగడపల్లి అయిపల్లి గ్రామంలో ఉత్సాహపు సందడి నెలకొంది. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మూల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మంత్రి నియామకాన్ని ఆనందోత్సాహంతో జరుపుకున్నారు. ఈ వేడుకలో రాకేష్ గౌడ్,కేశవని సంజీవ్, అంజయ్య, మునయ్య, మహేష్, సూర్య,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి హోదాలో తొలిసారి ధర్మపురికి అడ్లూరు

భారీ స్వాగత ఏర్పాట్లు చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**ధర్మపురి, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మొదటిసారిగా ధర్మపురి నియోజకవర్గానికి రానున్నారు. నేడు ఉదయం 11 గంటలకు ఆయన వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు. పత్తిపాక X రోడ్ వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అక్కడి నుంచి రాజారాంపల్లె, వెల్గటూర్, రాయపట్నం మీదుగా ధర్మపురికి చేరుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ధర్మపురిలోని ఎస్.హెచ్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాల్సిందిగా శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

-పాలభిషేకం నిర్వహించిన షాద్ నగర్ పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు
-బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేసిన పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు




**షాద్ నగర్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** షాద్ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజుల తరఫున ధన్యవాదాలు, మరియు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజు కు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు షాద్ నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు అందెపైలయ్య, అంచె రాములు, సంఘం గౌరవ సలహాదారులు కొంకల చెన్నయ్య, చెట్ల జంగయ్య మరియు సంఘం కోశాధికారి కొండే యాదయ్య, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్, జాయింట్ సెక్రటరీ గడ్డమీద రమేష్, ఫరూఖ్ నగర్ మండల్ అధ్యక్షులు కుడుముల బాలరాజ్, కేశంపేట మండల్ ఇన్చార్జ్ తీగల గోపాల్, షాద్ నగర్ మహిళా అధ్యక్షురాలు అనసూయ గారు పరూక్ నగర్ మండల్ యువత అధ్యక్షులు బుడ్డా నర్సింలు, నాయకులు తంగడపల్లి శంకర్ మేకల వెంకటేష్ మరియు కార్యవర్గము పిట్టల అంజయ్య, మన్నే రవి, గుగ్గిల రవి, చల్ల భరత్, మంగ మధు, గుడాల గిరిబాబు, మంకాల శ్రీశైలం, మొగిలిగిద్ద భరత్, నీరటి వాసు, రాజ మౌని రాజు ఎలికట్ట రాము రాయికల్ సంద నర్సింహులు, జగదీశ్వర్ మంగ కిరణ్ తేజ్ కార్తీక్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగి ఉన్నారు కాబట్టి స్థానిక సంస్థ ఎలక్షన్లలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చారు.

# మహేశ్వరం సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం,జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ వినతిలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని,అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న మదర్సాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తుండటం,నిబంధనలు లేకుండా నోట్ బుక్స్ మరియు యూనిఫామ్‌లను తల్లిదండ్రులకు అమ్మడం వంటి వ్యవహారాలపై కూడా కలెక్టర్ స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మా రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి,జక్కిడి మధుసూదన్ రెడ్డి,ఎల్చల భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్,సురేందర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు తీరుతాయి కేఎల్ఆర్


-3 నెలల రేషన్ కు 3 సార్లు ఫింగర్ ప్రింట్ తో సాంకేతిక సమస్యలు.
-రేషన్ డీలర్ల సమస్యలపై స్పందన ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**మహేశ్వరం,జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి,రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియజేశారు.ప్రస్తుతం మూడు నెలల రేషన్ అందజేయాలంటే మూడు సార్లు ఫింగర్ ప్రింట్ ఇవ్వాల్సి వస్తోందని,తూకం మిషన్ మరియు ఫింగర్ ప్రింట్ యంత్రాల మధ్య బ్లూటూత్ కనెక్షన్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల సన్నబియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ,సాంకేతిక లోపాలను తొలగించి బ్లూటూత్ కనెక్షన్ వేగాన్ని మెరుగుపరిచేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రేషన్ డీలర్ల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డికి డీలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-19 లక్షల 85 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పటాన్ చేరు ప్రతినిధి** నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు,పట్టణాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన 19 లక్షల 85 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి,షేక్ హుస్సేన్,ప్రమోద్ గౌడ్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీఐ

**గోపాల్ పేట్ జూన్ 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను సోమవారం వనపర్తి సిఐ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు సెంట్రల్ లాకింగ్ సిస్టం, అదేవిధంగా నిఘా నేత్రాల నిర్వహణ తీరుపై ప్రత్యేకంగా ఆరా తీశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజల సహకారంతో పోలీసులు నిఘా నేత్రాలను పెట్టించాలని పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఈ. నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పరంధాములు, గోపాల్ నాయక్, ఆంజనేయులు, శీను నాయక్, తదితరులు ఉన్నారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# శివ కుమార్ ను అభినందించిన తెలంగాణ గవర్నర్

## 20నిమిషాల పాటు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో భేటీ అయిన శివ కుమార్



కల్వకుర్తి, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో కల్వకుర్తి పట్టణానికి చెందిన శివకుమార్ జాతీయ యువజన అవార్డు అందుకున్న సందర్భంగా ప్రత్యేకంగా రాజ్ భవన్ కు ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా శివకుమార్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను ఇవ్వడం జరిగింది. అనంతరం శివకుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, రైతులకు వ్యవసాయ సమాచారం వీడియోల ద్వారా చేస్తున్న కృషి పై ప్రత్యేకంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. యువత సామాజిక సేవ రంగంలో తమ ముద్రను చూపించాల్సిన అవసరం ఉందని, శివకుమార్ యూట్యూబ్ ద్వారా వేలాది మంది రైతులకు వ్యవసాయ పంటల దిగుబడి పెంచే ప్రయత్నాన్ని అభినందించారు. శివకుమార్ చేసిన అవయవ దానం అంశాన్ని చర్చించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భుజం తట్టి గ్రేట్ పర్సన్ అని కొనియాడారు.రానున్న రోజుల్లో కల్వకుర్తి లో నిర్వహించే సేవా కార్యక్రమంలో సైతం పాల్గొంటాను అని గవర్నర్ అన్నారు. గవర్నర్ శివ కుమార్ తో 20నిమిషాల పాటు భేటీ అయ్యారు అని శివ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, సేవా బృందం సభ్యుడు లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన


వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



మహేశ్వరం, జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని మన్సాన్ పల్లి మరియు రామచంద్రగూడ గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించడానికి మరియు స్థానిక రైతులతో సంభాషించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో- కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి సొంతింటికల ధారవాస్వామినాయక్

ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్ & కోఆర్డినేటర్ ధారవ స్వామి నాయక్



బాలాపూర్,జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణం కి ఐదు లక్షల రుణం ఆర్థిక సహాయాన్ని చేపట్టిన పథకాన్ని అమలు చేస్తూ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో పాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ మరియు ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జ్ & కోఆర్డినేటర్ ధరావస్వామి నాయక్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నక్కల మమత బాలకృష్ణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలు



జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాజన్న సిరిసిల్ల జిల్లా/// ఎల్లారెడ్డిపేట మండలంలోని నూతనంగా ఏర్పడిన జై సేవాలాల్ తండా, రాచర్ల బాకూర్ పల్లి గ్రామపంచాయతీలను ఈరోజు ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబేరా బేగం, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, పాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాక్స్ డైరెక్టర్ దొమ్మాటి నర్సయ్య మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్తయ్య , మండల విద్యాధికారి కృష్ణ హరి, రెండు గ్రామాల ప్రత్యేక అధికారులు సంతోష్, భాస్కర్ రెడ్డిబీ రెండు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు భరత్, సంపత్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు ఇరు గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాల పంపిణీ

-నేడు బ్లాక్ ఆఫీస్ కూడలిలో కార్యక్రమం
-రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి
-ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ



షాద్ నగర్ జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా దివ్యాంగుల కోసం అవసరమైన పరికరాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం జూన్ 10వ తేదీ మంగళవారం నాడు బ్లాక్ ఆఫీస్ ముఖ్య కూడలిలో ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, దివ్యాంగత సర్టిఫికెట్ (సదరం), యూడీఐడీ కార్డు జిరాక్స్ పత్రాలను వెంట తీసుకొని రావాలన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పారదర్శకంగా పరికరాల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి

-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి జర్నలిస్టుల వినతి పత్రం
-విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు



రంగారెడ్డి, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) తో పాటు కార్యవర్గ సభ్యులు కోరారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకుగాను ఫీజులు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా ఉన్న ఫీజులో 50% రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విద్యాశాఖ ప్రత్యేక సర్కులర్ ను జారీ చేశారని గుర్తు చేశారు. మరో మూడు రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత విద్యాశాఖ అధికారులు సకాలంలో స్పందించి రాయితీకి సంబంధించిన సర్కులర్ ను జారీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, కలెక్టరేట్ రిపోర్టర్లు ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండురంగ రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మార్పు... అభివృద్ధికి మలుపు

-మున్సిపాలిటీ 11 వార్డులో తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం
-కార్యక్రమంలో జేడీ. సంధ్య, మున్సిపాలిటీ కమిషనర్ సునీత రెడ్డి



షాద్ నగర్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన మార్పు -అభివృద్ధి పేరుతో వందరోజుల కార్యక్రమానికి షాద్ నగర్ మున్సిపాలిటీ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఈ రోజు సోమవారం నాడు మున్సిపల్ పరిధి 11 వ వార్డులో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్ ఆధ్వర్యంలో తడి చెత్త- పొడి చెత్త ( మార్పు అభివృద్ధి) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయం నుండి జేడీ సంధ్య, మున్సిపాలిటీ కమీషనర్ సునీత రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్క మహిళ తమ ఇంటిని ఏ విధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటుందో అదేవిధంగా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఇంట్లో ని వ్యర్థ పదార్థాలను, తడి చెత్తను, పొడిచేత్తను సపరేటుగా వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుంచి వచ్చే చెత్త బండి లో వేయాలని వారు మహిళలకు అవగాహన కల్పించారు. మీరు ఈ ఒక్క మార్పును కోరుకుంటే మునిసిపాలిటీ అభివృద్ధి కి సహకరించినట్టు అవుతుందని, వార్డు మహిళలు సహకరించి పరిశుభ్రతలో మునిసిపాలిటీలోనే నెంబర్ వన్ స్థానానికి మనవార్డు చేరుకోవాలని మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాయుడు, ఏఈ సాయికిరణ్ ఆర్ పి.భారతమ్మ, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ పెల్లి శారద శేఖర్, జవాన్ లింగం, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూనంనేని పై అనర్హత పిటిషన్ కొట్టివేతపై సిపిఐ హర్షం.. అభినందన




వనపర్తి,జూన్ 9( నీలగిరి ఎక్స్‌ప్రెస్): సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే అఫిడవిటి పై నందులాల్ అగర్వాల్ వేసిన పిటిషన్ తెలంగాణ హైకోర్టు కొట్టివేతపై సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేశ్, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కోర్టులో విజయం సాధించిన సాంబశివరావుకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పిటిషన్ కొట్టివేత సందర్భంగా వనపర్తి ఆఫీసులో అభినందన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరవధిక నిరాహార దీక్ష చేశారని, బయ్యారం గనుల అవినీతిపై అలుపెరుగని పోరాటం సాగించిన మచ్చలేని నేత సాంబశివరావు అన్నారు. ఆయన ఎన్నికల అఫిడవిట్ తప్పని, ఎమ్మెల్యే ఎన్నిక కొట్టివేయాలని నందులాల్ అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ వేయటం సూర్యుని మీద బురద వేయటం వంటిదన్నారు. ఆయన ఎప్పటికీ తప్పు చేయరని ఎన్నికల పిటిషన్ కొట్టివేత ద్వారా మరోసారి రుజువైందన్నారు. రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీ తరపున చట్టసభలో ఏకైక ప్రతినిధిగా పీడిత తాడిత ప్రజల గొంతుకగా ఆయన పని చేస్తున్నారన్నారు. ఇది సహించని ధనస్వామ్య వర్గాలు కుట్రపూరితంగా కూనమనేని పై కేసు వేయించాయని, కోర్టు తీర్పు వారికి చెంపపెట్టు అన్నారు. వారి కుట్రలు బద్దలు అయ్యాయన్నారు. నందులాల్ అగర్వాల్ బే షరతుగా సాంబశివరావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా ఉప కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ సీనియర్ నేత పృథ్వీనాథం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పట్టణ మహిళా సమాఖ్య కో కన్వీనర్ శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,



**వనపర్తి,జూన్ 09 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు




**పెగడపల్లి, జూన్ 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా ఈరోజు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంల బాణాసంచి పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంబరాలు




**కరీంనగర్, జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మూడోసారి ప్రధానిగాను మరియు కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఒక సంవత్సరం విజయ వంతంగా పూర్తి అయిన సందర్భంగా కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీత భవన్ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, బాణా సంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు , పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నాయకులు మాజీ కార్పొరేటర్లు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ప్రముఖ వైద్యుడు వి. భూంరెడ్డి కన్నుమూత



**కరీంనగర్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్‌కు వైద్య సేవలందించిన సీనియర్ వైద్యుడు వి. భూంరెడ్డి (92) అనారోగ్యం కారణంగా సోమవారం సాయంత్రం 4:30 గంటలకులిలి స్వర్గస్తులయ్యారు. వైద్య రంగంలో అపార ప్రతిభ కనబరిచిన ఆయన, విద్యార్థి దశలోనే అనేక గోల్డ్ మెడల్స్ సాధించి అంతర్జాతీయ గుర్తింపు పొందాడు. అనేక విదేశీ అవకాశాలు వచ్చినా, మాతృభూమి పట్ల మమకారం,పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో కరీంనగర్‌ను కేంద్రంగా చేసుకొని సేవలు అందించాడు. తొలి రోజుల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తరించి ఎందరో రోగులకు ఆరోగ్య కాంతిని అందించాడు. వైద్య రంగంలో ఘనత సాధించిన భూంరెడ్డి, భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు సర్జరీ చేసిన అరుదైన ఘనత సాధించాడు. దేశ వ్యాప్తంగా ఆరోగ్య సేవలకు కీలక మార్గదర్శిగా నిలిచిన ఆయన ఇకలేరనే వార్త విస్మయానికి గురిచేస్తోంది.

# హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి...



**హుజూరాబాద్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. హుజురాబాద్ లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కాలేజీ గ్రౌండ్, హై స్కూల్ గ్రౌండ్ లు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్ తూర్పాటి రాజు సంపెల్లి సంపత్ రావు కొలగాని రాజు బైరెడ్డి రమణారెడ్డి ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**మానకొండూరు, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మానకొండూరు శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 11 గంటలకు అల్గుగునూర్ లోని ఉన్నతి కన్వెన్షన్ లో జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపింద వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాలు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీశ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోరింది.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అరెస్టు చేసిన పోలీసులు

**కరీంనగర్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సంక్షేమ పథకాలు అందించడంలో పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు.
ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకంలో కాంగ్రెస్ పార్టీ జోక్యం తగదు.
చిగురుమామిడి ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగా వ్యవహరించడం సిగ్గుచేటు.
**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.**
ఎంపీడీవో కార్యాలయం ముట్టడికి సీపీఐ నాయకుల యత్నం అరెస్టు చేసిన పోలీసులు. చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో వైఖరి పై జిల్లా స్థాయి అధికారులు సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముట్టడి కి యత్నించడంతో పోలీసులు అరెస్ట్ చేశారని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ ముట్టడికి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందించే క్రమంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని,ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగాప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారుల ఎంపికలో జిల్లా వ్యాప్తంగా అనేక



అవతకవలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు. చిగురుమామిడి మండలంలో పూర్తిగా అధికార పార్టీ కాంగ్రెస్ కనుసన్నల్లోనే లబ్దిదారుల ఎంపిక జరగడంతో అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని,అర్హులైన వారిని ఎంపిక చేయాల్సిన చిగురుమామిడి ఎంపిడీవో తన చాంబర్ లో అర్ధరాత్రి వరకు కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టుకుని లబ్దిదారులను ఎంపిక చేయడం వివాదాస్పదమైందని,ఎంపిడీవో స్థాయి అధికారి ఓ కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరించడం సిగ్గుచేటని,లబ్దిదారుల ఎంపికలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా అధికారులు కూడా వారి విధులు సక్రమంగా నిర్వహించలేదని,ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ లబ్దిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల మితిమీరిన జోక్యంతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అంతటా నెలకొన్నాయని శ్రీనివాస్ ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపికలో చిగురుమామిడి ఎంపిడివోపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటూనే అర్హులైన లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం పథకం పేరిట ఊరించినప్పటికీ ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. . జిల్లాలో కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూంలు ఇండ్లు నిర్మించినా పేదలకు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. పదేళ్ల పాటు పేదల సొంతింటి కల నెరవేలేక పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కళ నెరవేరుతుందనుకుంటే అర్హులకు అందకపోవడం బాధాకరమని,ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో స్నేహపూర్వకంగా కొనసాగుతున్నప్పటికీ పేద ప్రజలకు అన్యాయం జరిగితే సిపిఐ చూస్తూ ఊరుకోదని,పేదల పక్షాన అండగా నిలిచి సర్కారు మెడలు వంచేలా మిలిటెంట్ పోరాటాలకు సీపీఐ సిద్ధమవుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్,గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,అందె చిన్న స్వామి, మావురపు రాజు, తేరాల సత్యనారాయణ,బామండ్ల పెల్లి యుగేందర్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్, మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శిలు ఎలగందుల రాజు,కయ్యం తిరుపతి,మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.
## - ప్రజావాణిలో 61 ఫిర్యాదులు

**సంగారెడ్డి జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ మొత్తం 61 ఫిర్యాదులు వచ్చినట్లు



తెలిపారు. ఇట్టి ఫిర్యాదులలో రెవెన్యూ సమస్యలపై 15, సివిల్ సప్లైపై 4, సర్వే ల్యాండ్స్ రికార్డుపై 5, పంచాయతీరాజ్ సమస్యలపై 8, మున్సిపల్ సమస్యలపై 4, విద్యాశాఖపై 2, పింఛన్ల సమస్యలపై 7, మత్స్య శాఖపై 5, వైద్య ఆరోగ్యం పై 2, ఇతర శాఖలపై ఫిర్యాదులు 9, ఫిర్యాదుల వచ్చినట్లు తెలిపారు. ఇట్టి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ముందడుగు వేసిన న్యాయమూర్తి

-పరాలిసిస్‌తో బాధపడుతున్న మహిళా ఫిర్యాదుదారిని ఆటోలోనే కలిసిన మెట్‌పల్లి జడ్జి



**మెట్‌పల్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానవతా విలువలకు ప్రతిరూపంగా, న్యాయవ్యవస్థకు మరోసారి కొత్త రూపాన్ని చూపించిన అరుదైన సంఘటన మెట్‌పల్లి కోర్టులో చోటుచేసుకుంది. పరాలిసిస్ బారినపడి, నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధ మహిళ కోర్టు హాల్‌కు రాలేని పరిస్థితిని గమనించిన న్యాయమూర్తివిచారణను ఆపేసి, ఆమె వాహనం వద్దకే వెళ్లి విచారణ జరిపారు. న్యాయం అందరికీ సమానమన్న సందేశాన్ని ఆయన తన చర్యల ద్వారా ప్రసారం చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో జూన్ 14న జరగనున్న లోక్‌అదాలత్ దృష్టిలో పెట్టుకొని, రాజీకి నోచిన కేసుల విచారణ శ్రేణిగా కోర్టులో ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో, ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన చల్ల రమక్క అనే వృద్ధురాలు తన గ్రామస్థులపై ఫిర్యాదు చేసింది. పోలీసులు చల్ల మల్లేష్, చల్ల శంకర్‌లపై చట్ట విరుద్ధంగా ప్రవర్తించారని కేసు నమోదు చేసి, విచారణ నిమిత్తం మెట్‌పల్లి కోర్టుకు ఛార్జ్‌షీట్ పంపించారు. దీనికి కేసు నంబర్ 549/2024 కేటాయించబడింది. కానీ అప్పటికే పరస్పర రాజీకి వచ్చిన ఇరు పక్షాలు, కోర్టుకు ఈ విషయం తెలియజేశారు. నిందితులు సోమవారం కోర్టుకు హాజరయ్యారు. అయితే, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రమక్క కోర్టు హాల్‌కు రావలేకపోయారు. ఆమె నడవలేని స్థితిలో ఉండడం తెలిసిన వెంటనే, మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ విచారణను తాత్కాలికంగా వాయిదా వేసి, ఆమె వాహనం వద్దకే వెళ్లారు. ఆటోలో ఉన్న రమక్కను స్వయంగా కలిసి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఇరుపక్షాల మధ్య రాజీ సాధ్యమైనందున, కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది అక్కడే ఉన్నారు. ఈ ఘటన న్యాయవ్యవస్థ మానవతా కోణాన్ని ప్రత్యక్షంగా చూపిన ఉదాహరణగా నిలిచింది. న్యాయం కేవలం కోర్టు గదిలోనే పరిమితం కాకుండా, న్యాయదాత అనుసరించే విలువల్లోనూ ఉండాలని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది. "న్యాయం చెయ్యని వారికి వద్దన్నా వెళ్లి చేయాలి" అన్న మాటకు న్యాయమూర్తి అరుణ్ కుమార్ జీవచ్ఛాయినిచ్చారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా చేసింది.

# మున్సిపల్ ఆఫీసుల్లో భారీగా అవినీతి, అక్రమాలు.. పట్టించుకోని అధికారులు






**- మున్సిపల్ కార్యాలయాల్లో ప్రతి పనికి బహిరంగంగా వసూలు..?**
**- "నీలగిరి ఎక్స్ ప్రెస్" ప్రత్యేక కథనం**

**హైదరాబాద్,జూన్ 09 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మున్సిపల్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు పెరిగాయని విమర్శలు వస్తున్నాయి. ప్రజలకు కనీస అవసరాలైన పారిశుధ్యం, తాగు నీరు, మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారు. ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదు. మున్సిపల్‌కు పాలక మండలి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం, మున్సిపల్ అధికారుల అవినీతి, అక్రమాలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. మున్సిపల్ ఆదాయ వనరులు పక్కన పెట్టి ప్రభుత్వ నిబంధనలో ఉన్న లొసుగులు వారికి అనుకూలంగా మార్చుకొని అందిన కాడికి దోపిడీ చేస్తున్నారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, రెవెన్యూ విభాగాల్లో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్, అమీన్ పూర్, బొల్లారం, ఇస్నాపూర్, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఇష్టారాజ్యంగా పాలన చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల ద్వారా భారీగా డబ్బులు వసూలు చేసి అక్రమాలు పాల్పడుతున్నారు.

**- మున్సిపల్ కార్యాలయంలో ప్రతి పనికి బహిరంగంగా వసూలు..?**
మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే అధికారులు ప్రతి పనికి బహిరంగంగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి . మున్సిపల్ అధికారులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయిస్తున్నారని తెలిసింది. అధికారులకు నగదు డబ్బులు ముడితేనే పనులు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్యం, తాగునీరు సమస్యలు నెలకొన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పారిశుద్ధ్య పనులు కొన్ని వార్డుల్లోనే చేస్తున్నారు. పారిశుద్ధ్యం పనులు చేయాలని ప్రజలు కోరినా అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాలు కురవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని వెంటనే మురికి కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని ప్రజలు కోరినా చర్యలు తీసుకోవడం లేదు. మున్సిపల్ కార్యాలయంలో వాణిజ్య భవనాల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు జరిగినా చర్యలు తీసుకోవడం లేదు. అనుమతుల్లో సెట్ బ్యాక్ లు చూపిస్తూ క్షేత్రస్థాయిలో ఎక్కడ నిర్మాణాలు చేయడం లేదు. మున్సిపల్ లో పనిచేసే టౌన్ ప్లానింగ్ అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిబంధనలో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకొని అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేస్తున్న వారి నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

**- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం..!**
మున్సిపల్ కు పాలకమండలి లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ సరిగా చేయకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, రికార్డులు పరిశీలన చేయకపోవడంతో అవినీతి ఆక్రమాలు పెరిగిపోతున్నాయి.

# మద్వార్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి రెండు కాడెద్దులు దుర్మరణం

**మక్తల్: జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మధ్వార్ గ్రామానికి చెందిన కురువ వెంకటరమణ అనే రైతుకు చెందిన రెండు కాడెద్దులు విద్యుత్ ఘాతానికి మృతి చెందినాయి ప్రస్తుత ఖరీఫ్ పంటలకు తమ భూమిని చదును చేసుకునే సందర్భంలో తమ మూగ బసవన్నలు గడ్డి మేస్తూ ట్రాన్స్ఫార్మర్ పక్కన మేస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదిస్తూ వ్యవసాయ పెట్టుబడి సమయంలో 1 లక్ష రూపాయల విలువగల రెండేద్దులు చనిపోయినందున విద్యుత్ పశువర్ధక అధికారులను వేడుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాపై దయవుంచి తగిన నష్టపరిహారం ఇప్పించగలరని వేడుకున్నారు



# సబ్ జూనియర్ హాకీ టోర్నీలో కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం



**కరీంనగర్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదిలాబాద్‌లో సోమవారం నుండి ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లా తరఫున హాకీ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారక్ హైమద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండా శ్రీనివాస్, మాట్లాడుతూ,మా జిల్లా నుంచి ఎంపికైన యువ ఆటగాళ్లు ప్రతిభను చాటుకుని జిల్లా ఖ్యాతిని మరింతగా పెంచుతారనే ఆశాభావం ఉన్నది. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

**టోర్నమెంట్ కోసం కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు సభ్యులు**
కృతిక్ పటేల్, చిన్నవేని అఖిల్,వినీల్ కుమార్, కొండపాక రిత్విక్, జయంత్,రామ్ చరణ్, కిషోర్, మొహమ్మద్ అవాన్, దుర్గరాజు, సర్దార్ అశ్మీత్ సింగ్, సర్దార్ కరణ్‌రాజ్ సింగ్,శ్రీరామ్ (కెప్టెన్), సాయి విఘ్నేష్, సోని అశుతోష్, హర్షిత్, తల్లపెల్లి సైనాథ్, తమ్మిశెట్టి శశాంక్, హర్వీందర్ సింగ్, తల్లపెల్లి విష్వక్సేన్.ఈ యువ క్రీడాకారులకు జిల్లాలోని క్రీడాభిమానుల నుంచి అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు కసిరెడ్డి,వంశీకృష్ణ



**చారకొండ,జూన్ 9( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంస్థ చైర్మన్ రాజేందర్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు బలరాం గౌడ్,స్థానిక నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీని కలసి శుభాకాంక్షలు తెలిపిన ఆచారి



**ఆమనగల్, జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# అల్వాల్ గ్రామం లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

**జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) జిల్లా ప్రతినిధి.వనపర్తి.:**
పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోని ఆంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఉదయం చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (బాలల పరిరక్షణ కమిటీ)సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో 0 నుండి 18 ఏళ్ల వయస్సు కలిగిన బాలల ఆరోగ్య,విద్య మరియు సంక్షేమం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చ జరిగిందిప్రత్యేకంగా బాలల హక్కులు,రక్షణ,పాఠశాల వయస్సులో ప్రతి పిల్లవాడికి విద్యావకాశాలు కల్పించాలన్న అంశాలపై అవగాహన కల్పించడమైంది.అలాగే బాలలపై ఏదైనా వేధింపులు,హింస జరిగితే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగన్‌వాడీ టీచర్ శ్రీమతి రామాదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజనేయులు, ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్ మరియు అనేక మంది తల్లులు, బాలికలు, బాలురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిల్లలు ఆరోగ్యంగా,భద్రంగా,విద్యాబోధనలో ముందుండేలా సమాజం అందరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాలి



**వనపర్తి,జూన్ 09 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి పి.డి.ఎస్.యు, ఏ.ఐ.వై.ఎఫ్,డి.వై.ఎఫ్.ఐ విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులువెంకటేష్,కుతుబ్, రాఘవేంద్రలు మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో వేలకు వేలు ఫీజుల దోపిడి చేస్తూ పాఠశాలలో పుస్తకాలు, బెల్టు,షూ, యూనిఫాములను విక్రయిస్తూ,విద్య హక్కు చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది కాబట్టి విద్యార్థులకు కావలసిన పుస్తకాలు,ఏకరూప దుస్తులు అందించే ఏర్పాట్లు చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ఉన్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించి సరైన విద్యా బోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధి కై, మరమత్తులకై మంజూరు చేసిన నిధుల అవకతవకల పై ఆడిట్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ని కోర్యామన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎలాంటి పోరాటాలు చేయడానికైనా సిద్ధమన్నారు.

# చెక్కులు మంజూరైనా ఇస్తలేరు..

కల్యాణలక్ష్మి పై రాజకీయ కక్ష..
అధికారుల నిర్లక్ష్యం "హ"..?
- ఆమనగల్లు మండలంలో అధికారుల తీవ్ర నిర్లక్ష్యం
- చెక్కులు కార్యాలయానికి చేరుకుని 15 రోజులు దాటిన లబ్ధిదారులకు పంపిణీ చేయని వైనం
- అధికారుల నిర్లక్ష్య ధోరణి పై నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రత్యేక కథనం



**ఆమనగల్లు,జూన్ 09 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
కల్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామన్న హామీని అమలు చేయకపోగా, రూ.1,00,016 ఆర్థిక సాయాన్ని అందజేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. చెక్కులు జారీ చేసినా లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నది. పేద ప్రజలను ఉద్దేశించిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు 15 రోజుల క్రితం 13 చెక్కులు ఎమ్మార్వో కార్యాలయానికి చేరగా...
వాటిని లబ్ధిదారులకు అందజేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ... నీలగిరి ప్రతినిధి చరవాణి ద్వారా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చాయి అంట కదా ఎందుకో పంపిణీ చేయడం లేదు అని ఎమ్మార్వో గారిని అడగగా స్పందించిన ఎమ్మార్వో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయి 20వ తారీకు తర్వాత అందజేస్తాము అని సమాధానం ఇచ్చారు. లబ్ధిదారులకు సమయం మించిపోతుంది కదా అని ప్రశ్నించగా మూడు నెలల సమయం ఉంటుంది రెండు రోజులు ఆలస్యమైనా నష్టం లేదు అన్న రీతిలో సమాధానం ఇచ్చారు. చెక్కు వ్యాలిడిటీ మూడు నెలలు ఉంటుంది ఇబ్బంది ఏమీ లేదు కొన్ని రోజులు ఆలస్యం అయితే వచ్చే నష్టమేమీ లేదు అని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు.

**- పేదింటి తల్లిదండ్రుల అవస్థలు**

పేదింటి తల్లిదండ్రుల అవస్థలు చెక్కుల పంపిణీ చేయడంలో తీవ్ర తాత్సారం చేస్తుండటంతో పేదింటి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా కల్యాణలక్ష్మి చెక్కులను ఆర్డీవోలు జారీ చేస్తారు. ఆ చెక్కులపై నిర్దేశిత తేదీని వేస్తారు. ప్రస్తుతం చెక్కుల పంపిణీకి సిద్ధంగా ఉన్న అధికారులు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండడం తో పేదింటి తల్లిదండ్రుల అవస్థలు పడుతున్నారు అప్పో సప్పో చేసి కష్టపడి మిత్తి లకు తెచ్చి పెళ్లి చేస్తే ప్రభుత్వం అందుకుంటుంది అన్న ధీమాతో ఉన్న వారికి అధికారుల పనితీరుతో ఇంక కష్టాల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే ఆమనగల్లు తహసిల్దార్ పై చర్యలు తీసుకొని వెంటనే లబ్ధిదారుల చెక్కులు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.
చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే సమయం ఇవ్వడం లేదు అని ఎంఆర్వో కార్యాలయంలో చర్చ జరుగుతున్నట్టు సమాచారం. విషయం పై వివరణ కోరడానికి కందుకూరు ఆర్డీవోని చరవాణి ద్వారా సంప్రదించగా ఆర్డీవో అందుబాటులోకి రాలేదు.

# మండల సమీకృత భవనం పూర్తయ్యేనా!




అర్థాంతరంగా ఆగిన నూతన సమీకృత భవనం
అద్దె భవనాల్లోనే అధికారుల కార్యకలాపాలు



గత ప్రభుత్వంలో మండల సమీకృతి భవనం శంకుస్థాపన చేశాము. కానీ ప్రభుత్వం మారిన తర్వాత పనులు జరగడం లేదు. ప్రభుత్వం చొరవ తీసుకుని సమీకృతి భవనం పూర్తి చేయాలని కోరుతున్నాం.

పొట్టోళ్ల లతా వెంకటేష్ గౌడ్,
మాజీ ఎంపీటీసీ మనోహరాబాద్



సమీకృతి భవనం లేక మాకు చాలా ఇబ్బంది అవుతుంది. మండలానికి సంబంధించి అన్ని కార్యాలయాలు ఒకే దగ్గర ఉంటే పనులు త్వరగా పూర్తి అవుతాయి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం త్వరగా భవనం పనులు పూర్తి చేయాలి.

పాశం సతీష్ ,
గ్రామ యువకుడు, మనోహరాబాద్



**మనోహరాబాద్, జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మనోహరాబాద్ మండల కేంద్రంగా ఏర్పడి ఇప్పటికి దాదాపు ఎనిమిదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటికీ పూర్తిస్థాయి ప్రభుత్వ భవనాల కల్పన జరగకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. 2022లో రూ.5 కోట్ల నిధులతో ప్రారంభమైన నూతన సమీకృత భవన నిర్మాణ పనులు ప్రభుత్వ మార్పు తర్వాత పూర్తి స్థాయికి చేరకపోవడం ఆగ్రహానికి దారి తీస్తోంది. ఫలితంగా అధికారులు, సిబ్బంది ఇంకా అద్దె భవనాలకే పరిమితమవుతున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయ విభాగం, రెవెన్యూ శాఖ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలో కలిపి నిర్మించేందుకు అప్పట్లో మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. అప్పట్లో ఆశాజనకంగా సాగిన పనులు, ప్రభుత్వం మారిన అనంతరం నిదానించాయి. నిర్మాణానికి కేటాయించిన నిధులు వినియోగం ఎలా జరుగుతున్నదన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు నాలుగు మలుపులదూరంలో, వేర్వేరు అద్దె భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఒక పని కోసం వచ్చిన ప్రజలు, సర్టిఫికెట్లు, అనుమతులు, పాస్‌బుకుల కోసం ఒక కార్యాలయం నుంచి మరొకదానికి తిరగాల్సిన దుస్థితి ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. "ఒక చిన్న పని కోసం కూడా మూడు కార్యాలయాలు చుట్టేయాలి. అధికారులే ఎక్కడ ఉన్నారో తెలియదు. సమీకృత భవనం ఉంటే ఈ సమస్యలు ఉండేవి కావు" అని ఓ గ్రామస్థుడు వాపోతున్నాడు. అధికారులు సైతం పరిమిత వసతుల్లో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన మూడు సంవత్సరాలు అవుతున్నా, అది ఇంకా పూర్తి కాలేదంటే ప్రజా సమస్యల పట్ల పాలకుల దృష్టి ఎంత స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, మండలాన్ని పూర్తిస్థాయి పరిపాలనా కేంద్రంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మోడీ 11 ఏండ్ల పాలనకు సున్నా మార్కులు

- కర్నాటక సీఎం హైదరాబాద్



**న్యూఢిల్లీ జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మోడీ 11 ఏండ్ల పాలనపై ప్రజలు సున్నా మార్కులు వేశారని కర్నాటక సీఎం సిద్దరామయ్య ఎద్దేవా చేశారు. బీజేపీ పాలనలో ప్రచార ఆర్భాటం తప్పా ఏమి లేదని మైసూర్ మీడియా సమావేశంలో విమర్శించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కేంద్ర పన్నుల వికేంద్రీకరణలో రాష్ట్రాలకు 50% వాటా ఉండాలని ఆయన అన్నారు, కానీ ఆయన ప్రధానమంత్రి అయినప్పుడు ఆయన ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన దీనికి విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. కర్ణాటకకు కేంద్రం నుండి అన్యాయం జరిగిందని సిద్ధరామయ్య ఆరోపించారు. కర్ణాటకకు అన్యాయం జరిగిందనీ తాము బీజేపీని అడిగినప్పుడు, తమపై అపవాదులని నిందలు వేశారని కర్నాటక సీఎం గుర్తు చేశారు. ప్రధాని మోడీ 11 ఏళ్లలో దేశ ముఖ చిత్రాన్ని మార్చేశారని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. జూన్ 9 నాటికి మోడీ ప్రభుత్వం వచ్చి 11 ఏళు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. దేశంలో మోడీ రాజకీయ సంస్కృతిని మార్చారని.. ప్రభుత్వాన్ని జవాబుదారీగా మార్చారని పేర్కొన్నారు. ఈ 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం ఊహించలేని విజయాలను సాధించిందని కొనియాడారు. ప్రాముఖ్యంగా భారత రాజకీయ సంస్కృతిలో కొత్త శకానికి నాంది పలికారని ప్రశంసించారు. ఈ 11 ఏళ్ల పరిపాలనను సువర్ణాక్షరాలతో లిఖించొచ్చని చెప్పారు. సాటిలేని అభివృద్ధిని సాధించినట్లు అభిప్రాయపడ్డారు. దేశం అభివృద్ధి చెందడమే కాకుండా.. దేశ భవిష్యత్‌కు కూడా మంచి ప్రణాళిక వేశారని వెల్లడించారు. తాజాగా ఆయన వ్యాఖ్యలపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య సెటైర్లు వేశారు.

# సింగపూర్ కంటైనర్ షిప్‌లో పేలుడు..

ఇండియన్ నేవీ రెస్క్యూ


**హైదరాబాద్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సింగపూర్‌కు చెందిన కంటైనర్ షిప్‌లో పేలుడు సంభవించింది. దట్టంగా పొగలతోపాటు మంటలు ఎగసిపడ్డాయి. ఈ విషయం తెలిసిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్ కోసం ఇండియన్ నేవీ రంగంలోకి దిగింది. సోమవారం ఉదయం కేరళ తీరంలో సింగపూర్ కంపెనీకి చెందిన కంటైనర్ షిప్ ఎంవీ వాన్ హై 503లో పేలుడు సంభవించింది. ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా కొచ్చిలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌కు సమాచారం అందినట్లు రక్షణ శాఖ తెలిపింది. దీంతో రెస్క్యూ ఆపరేషన్ కోసం ఇండియన్ నేవీ రంగంలోకి దిగినట్లు చెప్పింది. కొచ్చిలో ఉన్న యుద్ధ నౌక ఐఎన్ఎస్ సూరత్‌ను ఆ కంటైనర్ షిప్ వద్దకు పంపినట్లు వెల్లడించింది.

# స్పేస్ఎక్స్ ఆక్సియమ్ మిషన్ వాయిదా..



హైదరాబాద్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
స్పేస్ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌక ప్రయోగం వాయిదాపడింది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ నారాయణన్ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం.. స్థానిక కాలంమానం ప్రకారం.. ఈ నెల 10న ఉదయం 8.22 గంటలకు నాసాకు చెందిన కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి దూసుకెళ్లాల్సి ఉండగా.. వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఈ ప్రయోగాన్ని మళ్లీ ఈ నెల 11న నిర్వహించనున్నారు. ఇది ఆక్సియమ్ మిషన్-4లో భాగంగా చేపడుతున్న ప్రత్యేక మిషన్ కావడం విశేషం.డ్రాగన్ క్రూలో భారత్‌కు చెందిన ఎయిర్‌ఫోర్స్ పైలట్ శుభాన్షు శుక్లాతో పాటు మరో ముగ్గురు ఐఎస్ఎస్‌కు వెళ్లాల్సి ఉంది. దాదాపు 28 గంటల ప్రయాణం తర్వాత, జూన్ 11న రాత్రి 10 గంటల ప్రాంతంలో ఈ మిషన్ సిబ్బంది ఇంటర్నేషన్ స్పేస్ స్టేషన్‌కు చేరుకుంటారని భావించారు. ఈ మిషన్ 14 రోజుల పాటు కొనసాగించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఆక్సియమ్ 4 మిషన్‌లో భారత్, పోలాండ్, హంగేరీకి చెందిన వ్యోమగాములు ఉన్నారు. ఈ మిషన్‌ను నాసా, ఇస్రో సంయుక్తంగా చేపడుతున్నాయి.

# డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా రాజీవ్ ఘాయ్




హైదరాబాద్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆపరేషన్ సింధూర్ లో భాగమైన రాజీవ్ ఘాయ్‌కు మరో బాధ్యత లభించింది. భారత ప్రభుత్వం ఆయనను డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమించింది. దీనితో పాటు, ఆయన భారత DGMO గా కూడా పనిచేస్తారు. ఈ విషయాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనతో ధృవీకరించింది. భారత సైన్యం, నిఘా సంస్థతో సహా ఇతర ముఖ్యమైన విభాగాల మధ్య సమన్వయం కోసం డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (స్ట్రాటజీ) పదవిని సృష్టించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భారత సైన్యంలోని ముఖ్యమైన పోస్టులలో ఒకటి. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కుమావున్ రెజిమెంట్‌లో సీనియర్ అధికారి. భారత సైన్యంలో కీలక ఆపరేషన్లకు నాయకత్వం వహించారు. డీజీఎంఓ కావడానికి ముందు, ఆయన చినార్ కార్ప్స్‌కు GOC గా ఉన్నారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక మిషన్లలో రాజీవ్ ఘాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు. జూన్ 4న జరిగిన డిఫెన్స్ ఇన్వెస్టిచర్ సెర్మనీ 2025 సందర్భంగా లెఫ్టినెంట్ రాజీవ్ ఘాయ్‌కి ఉత్తమ యుద్ధ సేవా పతకం లభించింది.

# ఆ రాష్ట్రాల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికి అందిస్తారో

– రాహుల్ గాంధీ



హైదరాబాద్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హర్యానా, మహారాష్ట్రల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికి అందిస్తారో చెప్పగలరా అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ఎన్నికల కమిషన్ (ఇసీ)ని ప్రశ్నించారు. హర్యానా, మహారాష్ట్రలకు సంబంధించిన ఓటర్ల జాబితా డేటాను వెల్లడించాలన్న ఇసి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ.. ఈ నిర్ణయం " గొప్ప మొదటి అడుగు" అని అన్నారు. ఎన్నికల సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లో అందించే కచ్చితమైన తేదీని ప్రకటించాలని ఇసీని కోరారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు 2009 నుండి 2024 వరకు హర్యానా మరియు మహారాష్ట్రల ఓటర్ల జాబితాను వెల్లడిస్తామన్న ఇసీ ప్రకటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు ఆదివారం స్పందించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్‌కు రాహుల్ ఇప్పటి వరకు లేఖ రాయలేదని, సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరలేదని పేర్కొన్నాయి. ఆయన అధికారికంగా లేఖ రాసినపుడే ఇసి స్పందిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి.

# కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

-ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించండి
కేంద్రానికి ప్రతిపాదనలు

హైదరాబాద్, జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
: వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి స్పష్టంచేశారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను న్యూఢిల్లీలో కలిసి, రెండు కీలక అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం చెరువులకు నిలయంగా నిలుస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 వేల చెరువులు ఉన్నాయని చెప్పారు. ఇవి వర్షాధారిత వ్యవసాయానికి మూలాధారంగా ఉంటున్నాయని, వాటి అభివృద్ధి, మరమ్మతులు, నిర్వహణ కోసం ప్రత్యేకంగా కేంద్ర నిధులు కేటాయించాలని కోరారు.



ఇతర రాష్ట్రాల్లో చెరువుల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించినట్లు గుర్తుచేస్తూ, తెలంగాణ కూడా అటువంటి మద్దతు అర్హమేనని అభిప్రాయపడ్డారు. ఇక వ్యవసాయ రంగంలో కూలీల కొరత రోజురోజుకు పెరుగుతోందని, ఇది పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే, రైతులకు కావాల్సిన శ్రమశక్తి సమకూరుతుందని, కూలీలకు నిరంతర ఉపాధి లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకత కూడా మెరుగుపడుతుందని స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం మండలం మంగళ్‌పల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన "విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కలిసి పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం చౌహన్‌తో సమావేశమైన కోదండరెడ్డి, వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే విధంగా కేంద్రం పాలసీలను రూపొందించాలని కోరారు.

# ఇందిరమ్మ పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ





-కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నేతృత్వంలో వేడుకగా కార్యక్రమం

కల్వకుర్తి, జూన్ 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిర్వహణ పరిశీలకులు బెల్లయ్య నాయక్, రాజశేఖర్ రెడ్డి, ఠాగూర్ బాలాజీ సింగ్‌లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వెల్దండ, కల్వకుర్తి, చారగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులను ఎంపిక చేసి, వారికి అధికారికంగా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ూ "ఇండ్లు లేని పేదలకు ఆశ్రయంగా



ఇందిరమ్మ పథకం రూపుదిద్దుకుంటోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో పేదవారి గుండెల్లో ఆశను నింపే విధంగా ఈ పథకం అమలవుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఉచిత బస్ ప్రయాణం, సన్నబియ్యం, గృహ నిర్మాణాలు ఇలా ప్రజల హక్కులను సమర్థంగా అమలు చేస్తున్నాం," అని పేర్కొన్నారు. అదే వేదికపై నిర్వహించిన కార్యకర్తల సమావేశం కూడా ఉత్సాహభరితంగా సాగింది. పార్టీ బలోపేతానికి గ్రామ, మండల, బ్లాక్ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కటై పని చేస్తే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమవుతుందన్నారు. కల్వకుర్తి ఆర్డీవో శీను నాయక్, పోలీసులు, పలు శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. అలాగే పార్టీని నమ్ముకున్న ప్రముఖులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, వెల్దండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సిమ్ముల తిరుపతిరెడ్డి, పర్వత రెడ్డి, కొయ్యల పుల్లయ్య, ఎర్ర శీను, ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హామీ ఇస్తున్నాం







-తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ...
-టిఆర్టిఎఫ్ బడిబాట ర్యాలీ ...

**కరీంనగర్,జూన్ 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ర్యాలీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాజా మంజూరు అలీ చింతపల్లి అశోక్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ర్యాలీని ప్రారంభిస్తూ ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో కంప్యూటర్ విద్య, ఏఐ ఆధారిత విద్య, డిజిటల్ విద్యను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపండి తరగతిగది సామర్థ్యాన్ని విద్యా హామీగా మేము ఇస్తున్నాం అని చెప్పి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నందున వాటిని ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఒత్తిడి లేని విద్య,పౌష్టికాహారం ప్రభుత్వ పాఠశాలలతోనే సాకారం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర టీచర్ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్య పరచడం ద్వారా, ప్రభుత్వ విద్యను వారికి అందుబాటులో తెచ్చేందుకు, ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ బడులను సమాజానికి దగ్గర చేసేందుకు, పాఠశాలల్లోని వివిధ కార్యక్రమాల్లో సమాజాన్ని అనుసంధానం చేయడం, తదితర అంశాలుగా ఈ బడిబాట విద్య ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బైక్ ర్యాలీ ఓల్డ్ స్కూల్ నుండి బయలుదేరి బస్టాండ్ చౌరస్తా, కెప్టెన్ రఘునందన్ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సుంకిశాల ప్రభాకర్ రావు, ఎం ఏ ఖయ్యాం , దయాకర్, రమణారావు, మహేందర్ రాజు, కొల్లూరి సత్యనారాయణరావు, బోడ లక్ష్మారెడ్డి, సలీం,సర్వర్, కోడూరి అనిల్, శైలజ, మంజుల, బానోతు శ్రీలత, భద్రయ్య, వెంకటేశ్వర్లు, మోయిజ్, శ్రీనివాస్, కృష్ణమాచారి,అరవింద్, శంకరయ్య, మల్లేష్, రవీందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరేష్, అరవింద్, హరీష్, శాంతి కుమార్, అఖిల్, అత్తర్ పాషా, హాయ్ లతీపి, సుభాన్ సిద్ధికి, ముతహారోధీన్, పురుషోత్తం, మొదలగు వారు 100 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. ఖాజా మంజూరలి అధ్యక్షుడు చింతపల్లి, అశోక్ రావు ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్, జిల్లా శాఖ కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు.